ఎన్టీఆర్ వర్ధంతి సందర్బంగా ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే కోళ్ల.

విశాలాంధ్ర-శృంగవరపుకోట: స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్దంతి సందర్భంగా పట్టణంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోళ్ల మాట్లాడుతూ యువత,బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని, వారికి రాజకీయ అవకాశం ఇచ్చి ప్రోత్సహించారన్నారు. ఈ సందర్భంగా ఎస్.కోట ప్రభుత్వాసుపత్రిలో గల రోగులకు మరియు వృద్ధులకు పళ్ళు రొటేలు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో అందుతున్న సదుపాయాల గురించి ఎమ్మెల్యే ఆరా తియ్యగా,పలు సమస్యలను ఆమె దృష్టికి రాగా వాటన్నిటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

విశాలాంధ్ర-డెంకాడ: ప్రజలు వారు నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం మాధవి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పిన తాడివాడ గ్రామంలోస్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం ఎంపీడీవో వై భవాని అధ్యక్షతన జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా లోకం నాగ మాధవి హాజరై ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది మాత్రమే చెత్త నిర్వహణ బాధ్యత కాదని ముఖ్యంగా ప్రజల్లో చైతన్యం రావాలని పేర్కొన్నారు . ముఖ్యముగా మహిళల లో చైతన్యము రావాలని, తద్వారా రహిత గ్రామంగా తయారవుతుందని తెలిపారు, స్థానిక సంస్థల సైతం చెత్త వినియోగం మీద ప్రణాళిక తో ముందుకు సాగాలని కోరారు. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివిస్ పక్కాగా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం ఆదేశించిన ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగాలని, అప్పుడే నియోజవర్గం పరిశుభ్రతలో ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గంటిడిపి సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన పూర్తిగా రూపుమాపినప్పుడే పరిశుభ్రత గల గ్రామముగా తయారవుతుందని పేర్కొన్నారు . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన ప్రతిజ్ఞ పత్రాన్ని వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో ర్యాలీ చేపట్టి, స్లోగన్లతో నినాదం చేశారు, అనంతరం ఎమ్మెల్యే తో పాటు కూటమి నాయకులు గ్రామాన్ని శుభ్రపరిచారు.బిజెపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంఛార్జి బూర్లె శ్రీధర్, స్థానిక ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, ఎంపీడీవో వై. భవాని , తహసిల్దార్ వి.పద్మావతి , డెంకాడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు, గ్రామ సర్పంచ్ లంక లక్ష్మణరావు, విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు, జనసేన పార్టీ నాయకులు చనమల వెంకట రమణ, చింతపల్లి రామ్మూర్తి పైల శంకర్, జనసేన నాయకులు భవిరి శెట్టి శ్రీనివాసరావు (పాలు శ్రీను) కోన రామకృష్ణ,ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి వెంకట్రావు, వీఆర్వో రామచంద్రరావు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

20 నుంచి 31వరకు జిల్లాలో పశుఆరోగ్య శిబిరాలు

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

పశు ఆరోగ్య శిబిరాలపై పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం : పశువుల ఆరోగ్యానికి, వాటిలో ఉత్పాదకతను పెంచడానికి, పశుపోషణ ఖర్చులు తగ్గించడం ద్వారా పశుపోషకులకు అండగా నిలిచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 20 నుంచి 31వ తేదీ వరకు పశుఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందని, రైతులంతా యీ సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ సూచించారు. యీ శిబిరాల్లో ఉచితంగా పశువైద్యులు అందించే సేవలను వినియోగించుకొని పాల దిగుబడి పెంచేందుకు ప్రయత్నించాలన్నారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జనవరి 20 నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ శనివారం తన ఛాంబరులో ఆవిష్కరించారు. శిబిరాల్లో పశువైద్య చికిత్సలు నిర్వహించడంతోపాటు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీ, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ పశు యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వై.వి.రమణ తెలిపారు.అంతకు ముందు జాయింట్ కలెక్టర్ ఎస్ సేతు మాధవన్ తన ఛాంబర్ లో పశు ఆరోగ్య శిబిరాల పోస్టర్లు ఆవిష్కరించారు.

పేదల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ఎన్టీఆర్ పాలన

నందమూరి తారక రామారావుకు ఘన నివాళి

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతి రాజు

విశాలాంధ్ర -విజయనగరం అర్బన్ : పేదల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ఎన్టీఆర్ పాలన సాగించారని, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని నాలుగు దిశలా చాటిన తెలుగుజాతి వెలుగు శిఖరం ఎన్టీఆర్ అని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. ఎన్టీఆర్ 29 వ వర్ధంతి సందర్భంగా శనివారం విజయనగరం కోట జంక్షన్, నగరపాలక సంస్థ కార్యా లయం జంక్షన్, కాళ్ళనాయుడు మందిర జంక్షన్, కలెక్టరేట్ జంక్షన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఐఐటి సాధించిన 12 మంది విద్యార్థులకు రూ.2వేలు చొప్పున చెక్కులను పార్టీ తరపున పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మిచే అందజేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశంను స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తెచ్చి చరిత్ర సృష్టించారని అన్నారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో రూ.2లకే కిలో బియ్యం అందించి పేదల కడుపు నింపాడని అన్నారు. పేదలకు పక్కా గృహాలు నిర్మించిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ కల నిజం చేసేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం కాళ్ళనాయుడు మందిరం జంక్షన్ వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి , బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఇమంది సుధీర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ : ఎమ్మెల్యే కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ప్రపంచ వ్యాప్తంగా తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని వ్యాపింప చేసిన ఏకైక వ్యక్తి ఎన్టీ రామారావు ఒక్కరే అని చీపురుపల్లి శాసనసభ్యుడు, మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల ఎన్టీ రామారావు విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీ రామారావు అని ఆయన అభివర్ణించారు. చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక నాయుడు, చీపురుపల్లి నియోజకవర్గం లో గల గరివిడి గుర్ల మెరకముడుదాం చీపురుపల్లి మండ లాలకు చెందిన టీడీపీ మండలస్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు... ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీ రామారావు అభిమానులు రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలను ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు అభినందించారు. కార్యక్రమంలో రౌతు కామ నాయుడు. వెన్నె సన్యాసినాయుడు పైలా బలరాం సారీపాక సురేష్, దన్నాన రామచంద్రుడు, తాడి సన్యాసినాయుడు, గరివిడి చీపురుపల్లి గుర్ల మెరకముడిదం మండలాల కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం పక్కి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంబంగి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం నందమూరి తారక రామారావు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.

మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు ఘన నివాళి

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

విశాలాంధ్ర -డెంకాడ: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో శనివారం ఉదయం డెంకాడ మండలం చింతలవలస గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా పేదలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డెంకాడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కాగితాల సత్యనారాయణ రెడ్డి పార్టీ ఉపాధ్యక్షులు పడాల చిన్నారావు సెక్రటరీ కొయనేని రమణ , టిడిపి నాయకులు పిన్నింటి రమేష్ నాయుడు మహిళా అధ్యక్షురాలు చిల్ల పద్మ క్రిస్టియన్ సెల్ కార్యదర్శి చీకటి సుహాసిని తదితర నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: పేదల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నంద మూరి ఎన్టీ రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భం గా కార్పొరేషన్ కార్యాలయం వద్ద వున్న ఎన్టీఆర్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వల్లే రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేసుకున్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో బియ్యం రెండు రూపాయల పథకం తీసుకువచ్చారని కొనియాడారు. పేదలకు పక్కా ఇల్లు ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్‌దని, సంక్షేమ పథకాల ఆరాధ్యుడు నందమూరి తారక రాముడని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడబాల వేంకటేష్ నాయుడు, ఎంటి రాజేష్ , రంగూరి భరత్ , ఎమ్ .పవన్ కుమార్ , గొల్లపల్లి మహేష్ , వజ్రపు నవీన్ కుమార్,పృథ్వీ భార్గవ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు

ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన మాజీ మంత్రి

విశాలాంధ్ర-గజపతినగరం: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం మాజీ మంత్రి జనసేన పిఏసి సభ్యురాలు పడాల అరుణ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ అమర్ రహే అనే నినాదాలు చేసి ఎన్టీఆర్ గతంలో చేసిన పలు కార్యక్రమాలు గూర్చి గొప్పతనం గూర్చి జ్ఞాపకం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం ప్రాజెక్ట్ కమిటీ డైరెక్టర్ తాళ్లపూడి స్వామిత్రి త్రివేది గజపతినగరం మండల అధ్యక్షులు మునకాల జగన్నాథరావు ఐటీ విభాగం కోఆర్డినేటర్ సునీల్ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహ కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్ మండల లక్ష్మీనాయుడు అడ్వకేట్ రాపాక సాయి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నిర్వాహకుల సమస్యలు తక్షణమే తీర్చాలి

కలెక్టర్ ఆఫీస్ వద్ద ఏఐటీయూసీ ధర్నా

విశాలాంధ్ర -విజయనగరం ఫోర్ట్: మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ విజయనగరం జిల్లా సమితి పిలుపుమేరకు ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బుగత అప్పలరాజు కలెక్టర్ ఆఫీస్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అనేక కష్టనష్టాలకు ఓర్చి అధిక వడ్డీలకు అప్పులు చేసి ఇంట్లో ది తాకట్టు పెట్టి మరి పిల్లలకు వంట చేసి పెడుతున్నారని ఆయన అన్నారు. నెల నెల బిల్లులు సక్రమంగా రాక వేతనము కూడా నెలకు 3000 వేతనం సరిగ్గా రాదు అని ఆయన పేర్కొన్నారు. వేతనం కానీ బిల్లులు కానీ ఏ నెలది ఎప్పుడు వేస్తారు తెలియని పరిస్థితి ఎప్పుడు ఏ అధికారులు ఎలా రాజకీయ నాయకులు వచ్చి ఈ వంట ఎలా ఉంది అలా ఉంది అంటారో తెలీదు నిత్యం భయపడుతూ ఈ పథకాన్ని నిర్వహిస్తున్నాం. ఈ పథకం వచ్చిన తరువాత స్కూలులో డ్రాప్ అవుట్స్ తగ్గాయని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఎందుకంటే ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆ వంట చేస్తున్న నిర్వాహకులను గుర్తించక పోతుందా అనే ఆశతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మెనూ చార్జీలు లేవని కనీస వేతనం లేదని 9 ,10 తరగతుల పిల్లలకు వండి పెట్టాలి ఇటీవల కాలంలో ఇంటర్మీడియట్ పిల్లలకు కూడా వండి పెట్టవలసి వస్తుంది కానీ వేతనం మాత్రము ఇవ్వడం లేదని ప్రతి నెల కొత్త మెనూ వచ్చింది అని చెప్పి మరీ ఒత్తిడి తెస్తున్నారు ఇలా అనేక సమస్యలపై సతమతం అవుతున్న మధ్యాహ్నం భోజనం వివాహకుల సమస్యలను మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పురం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి సర్కార్ కృషి అభినందనీయం : భీశెట్టి బాబ్జీ

రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటన పెద్ద ఊరట!



విశాలాంధ్ర-విజయనగరం రూరల్: విశాఖపట్నం ఉక్కు కర్మాగారం పై రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. శుక్రవారం కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి.కుమార స్వామి, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ల ప్రకటన తో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు,ఉక్కు ఫ్యాక్టరీ అభిమానులు ఆనందం వ్యక్తం చేశారని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ 11,440 కోట్ల ప్యాకేజీని ప్రకటించడం,ప్రైవేటీకరణ ప్రసక్తేలేదని స్పష్టం చెయ్యడం,రెండేళ్ల లో విశాఖ ఉక్కుని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతామని ప్రకటించడంతో రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్రంలో కూటమి సర్కార్ కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి ప్యాకేజీ ప్రకటన చేయించి విజయం సాధించిందని భీశెట్టి అన్నారు. విశాఖపట్నం ఉక్కు కర్మాగారం కి కేంద్ర ప్రభుత్వం వెంటనే సొంత గనులు మంజూరు చేయాలని కోరారు, ప్రజల భావోద్వేగాలను అర్ధం చేసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లోక్ సత్తాపార్టీ నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,పరిశ్రమలో మూత పడ్డ ఫర్నేస్ లు వెంటనే ప్రారంభించాలని భీశెట్టి కోరారు.

కలెక్టరేట్ లో పరిశుభ్రత కార్యక్రమాలు

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చుదిద్దడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ డా.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా కలెక్టరేట్ లో శనివారం పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చుదిద్దడానికి కృషి చేస్తామని కలెక్టరేట్ ఆవరణ లో నున్న అన్ని శాఖల అధికారులు సిబ్బందితో కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టరేట్ పరిధిలోని కార్యాలయాలను ఆయా శాఖల అధికారులు సిబ్బంది చీపుర్లు పట్టి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీని వాసమూర్తి, ఆర్.డి.ఓ కీర్తి, సి.పి.ఓ బాలాజీ, డ్వామా పిడి శారదా దేవి, డి.ఈ.ఓ మాణిక్యం నాయుడు, డి.ఎస్.ఓ మధుసూదన్ రావు, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు తారకరామారావు, జమదగ్ని, సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, ఎక్సయిస్, ఉద్యాన, వ్యవసాయ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

నెల రోజులుగా అందనీ మంచినీరు



విశాలాంధ్ర- శృంగ వరపుకోట రూరల్: ఎస్.కోట మండల కేంద్రంలో ఉన్న బ్రాహ్మణ వీధి వద్ద మంచి నీటి కుళాయి నుండి నీరు నెలరోజుల నుండి రావడంలేదని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. మంచినీటి కొరత ఉండడంతో వాటర్ క్యాన్లు తీసుకొని మినరల్ వాటర్ ప్లాంట్ వద్దకు వెళ్లవలసినటువంటి పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వం ఇంటింటికి సురక్షిత మంచినీటిని అందిస్తున్నామని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం గత నెల రోజుల నుండి మంచినీరు అందక పోయినా పలుమార్లు తగిన శాఖ అధికారులకు మొర పెట్టుకున్నప్పటికీ కూడా ఏ విధమైన ఫలితం లేదని వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి మా ప్రాంతానికి మంచినీటి వసతి సక్రమం గా ఉండే విధంగా చూడవలసిందిగా కోరుతున్నారు.

పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలి

ఎంపీడీవో అప్పారావు

విశాలాంధ్ర -లక్కవరపుకోట: మనం నివసించే పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అకారి ఎస్ అప్పారావు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛ-దివస్ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణమంతా పరిశుభ్రత చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ-దివస్ కార్యక్రమం నిర్వహించ బడుతుందని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో గల గ్రామాలు ఈ కార్యక్రమంలో నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యాలయ సిబ్బందితో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార డి ఎం జి ఎన్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో సిబ్బందితో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో అండ్ పి ఆర్ కుమార్, కార్యాలయ పర్యవేక్షకులు దొర, స్థానిక గొప్పతహసిల్దార్ టీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర- మెరక ముడిదాం: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన విలువ ప్రవేశం రక ం మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో శనివారం పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. మండలంలో మేజర్ పంచాయతీ అయిన గర్భాం లో మండల అభివృద్ధి అధికారి జి భాస్కరరావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత కొరకు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేట్లు కృషి చేస్తానని నాయకులు అధికారులు చేత ప్రతిజ్ఞ చేయిపించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో ర్యాలీగా వెళ్తూ పరిసరాల పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. గర్భాంలోమండల అధికారులు, మండల అధ్యక్ష ప్రతినిధి తాడ్డి వేణుగోపాలరావు, ఉప సర్పంచ్ తాడ్డి సత్యం నాయుడు, బుధ రాయవలసలో సర్పంచ్ సారికి తమ్మి నాయుడు, బాలి మహేష్, తెలుగుదేశం నాయకులు రెడ్డి వెంకటి, మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సరిది రామునాయుడు, అధికారులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం



విశాలాంధ్ర -గజపతినగరం: గజపతినగరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం ఎంపీడీవో కళ్యాణి ఆధ్వర్యంలో ప్రతి మూడవ శనివారం జరుగు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివెస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ఉంచాలని ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రత తో పాటు తాగునీటి నాణ్యత ప్రమాణాలను పెంచాలి

జిల్లా పరిషత్ సిఈఓ సత్యనారాయణ

విశాలాంధ్ర-బాడంగి: గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు తాగునీటి నాణ్యత ప్రమాణాలను పెంచాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బివి సత్యనారాయణ అన్నారు. మండలం భీమవరం పాల్తేరు కోటిపల్లి గ్రామ పంచాయతీల పనితీరును శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివాస్ కార్యక్రమాల్ని చేపట్టిందని ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అదేవిధంగా పాల్తేరు తాగునీటి ప్రాజెక్టు పరిశీలించి నీటి ప్రమాణాలను పెంచాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఏ గ్రామాలకు నీటి సరఫరా జరుగుతుందో అధికారులు అడిగి తెలుసుకున్నారు. భీమవరంలో గ్రామంలో సిసి రోడ్ నిర్మాణాలను పరిశీలించారు. ముందుగా గ్రామంలో పరిశుభ్రతపై రాష్ట్ర ప్రభుత్వం సూచన ఘనంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఈవో పి ఆర్ డి సూర్యనారాయణ, భీమవరం సర్పంచ్ చెప్పి గౌరమ్మ మాజీ సర్పంచ్ తిరుపతి నాయుడు, జడ్పిటిసి రామారావు తోపాటు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



విశాలాంధ్ర -గజపతినగరం : మండలంలోని మధుపాడ పాల్దార్ చెరువు సమీపంలో శనివారం తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని అనిల్ నీరుకొండ ఆసుపత్రి బస్సు ఒడిస్సా రాష్ట్రం మల్కనగిరి నుండి వైద్య చికిత్స కోసం వెళ్తుండగా బస్సు లారీని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు ఈ ప్రమాదంలో ఒక పసి పాప ఆమె తండ్రి సంఘటన స్థలంలో చనిపోగా మిగతా వారి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన స్థలానికి గజపతి నగరం సీఐ జీవీ వి రమణ తమ సిబ్బందితో వెళ్లి ప్రత్యేక మృతదేహాలను క్షతగాత్రులను ఆసుపత్రులకు అంబులెన్స్ లో తరలించి తక్షణమే జెసిబి సహాయంతో బస్సును తీయించి క్షతగాతులను తీయించారు. ఎటువంటి ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ఉండేందుకు గజపతినగరం పెదమానాపురం బోండ పల్లి స్టేషన్లకు సంబంధించి న సిబ్బందితో సహాక చర్యలు చేపట్టారు ఈ సంఘటన కార్యక్రమంలో గజపతినగరం ఎస్సై కే లక్ష్మణరావు బొండపల్లి ఎస్సై మహేష్ పెదమానాపురం ఎస్సై భాగ్యం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తోటపల్లి, తారకరామ తీర్థ ప్రాజెక్ట్ ఎస్ఇ గా స్వర్ణ కుమార్

విశాలాంధ్ర-విజయనగరం : సర్దార్ గౌతులచ్చన్న తోటపల్లి ప్రాజెక్ట్ పర్యవేక్షక ఇంజనీర్ గా కె వి ఎన్ స్వర్ణ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. తారక రామ తీర్థసాగరం ప్రాజెక్టు కు కూడా ఆయన ఎస్.ఇ.గా వ్యవహరిస్తారు. ఇప్పటి వరకు ఆయన శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు ఎస్ ఇ గా చేశారు. ఆయన జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. బొబ్బిలి సర్కిల్ జల వనరుల శాఖ ఎస్ ఇ గా ఆర్. అప్పారావు నియమితులయ్యారు.

బొబ్బిలి కోటలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు..

విశాలాంధ్ర–బొబ్బిలి : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని బొబ్బిలి కోటలో ఘనంగా నిర్వహించారు. పట్టణం దక్షిణ దేవిడీ జంక్షన్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బుడా చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బొబ్బిలి కోటలో గల దర్బార్ మహల్ లో తెంటు లక్ష్ము నాయుడు రక్తదాన శిబిరం ప్రారంభించారు.ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వారు, బొబ్బిలి బ్లడ్ సెంటర్ వారు మరియు విజయనగరానికి చెందిన యన్ వి యన్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు పాల్గొని రక్తాన్ని సేకరించారు.. ఎమ్మెల్యేఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు(బేబీ నాయన) పిలుపుమేరకు పెద్దయెత్తున పార్టీ కార్యకర్తలు, యువత పాల్గొని 103 యూనిట్ల రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జామిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర–జామి: దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను జామి మండలంలో అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామి నాయుడు ప్రధాన కార్యదర్శులు వత్రి రమణ ధనియాల పైడిరాజుల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక బజారు సెంటర్లో ఉన్న టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశంలోనే తెలుగుజాతికి ఒక గౌరవాన్ని సాధించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆ మహనీయుని బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు తెలుగుదేశం పార్టీని గౌరవంగా నడిపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి బండారు పెదబాబు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి కొత్తలి సూర్యారావు, ఇతర మండల స్థాయి నేతలు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అలాగే అలమండ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు లగుడు రవికుమార్ ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు భారీగా హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

వేపాడలో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర–వేపాడ: మండల కేంద్రమైన వేపాడ, వల్లంపూడి జంట గ్రామాలలో శనివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్ధంతి వేడుకలను ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. అలాగే వేపాడ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్టెలు పంచిపెట్టారు.ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా

పలువురు వక్తలు మాట్లాడుతూ నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను జాతికి అంకితం చేసి వెలుగెత్తి చాటి చెప్పిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. నేటికీ ఆయన మన మధ్యనే ఉన్నారన్న సంకల్పంతో ఆయన అడుగుజాడల్లోనే నేటికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీని నడిపిస్తున్నారని రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ,మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి,టిడిపి సీనియర్ నాయకులు గొర్లి నాగరాజు, వేచలపు జగ్గుబాబు,గుంటపల్లి దేవుడి నాయుడు, గోకాడ నాగభూషణం కోటాన అప్పలనాయుడు,గోగాడ జగన్నాథ నాయుడు,బాజంకి మహేష్,రంది మహేష్, వేచలపు రామకృష్ణ, గోకాడ అచ్చం నాయుడు,బోజంకి లక్ష్మణరావు, నిరుజోగి బంగారు నాయుడు, సేనాపతి అప్పారావు, కోటాన అర్జునరావు,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనారు.

పేదల అభ్యున్నతికి ఎళ్లవేళలా కృషిచేసిన ఎన్టీఆర్

మండల టిడిపి పార్టీ అధ్యక్షులు: వెంకట్రావు

విశాలాంధ్ర–మెంటాడ: నిరంతరం పేదల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు పేర్కొన్నారు. తేదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్29వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక మండల పార్టీ కార్యాలయం వద్ద చలుమూరి వెంకట్రావు ఆధ్వర్యంలో ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చలుమూరి వెంకట్రావు మాట్లాడుతూ పేదవారు అభివృద్ధి చెందాలని కాంక్షతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని దానాలలో కల్ల రక్తదానం ఉత్తమమైనదన్నారు.ఈ చిన్న సహాయం మరొకరి ప్రాణాలు కాపాడుతుందన్నారు. ఈ శిబిరంలో మొత్తం 32 యూనిట్లు బ్లడ్ సేకరించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.తేదేపా సీనియర్ నాయకులు గెద్ద అన్నవరం మాట్లాడుతూ పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో 2 రూపాయల బియ్యం పథకాన్ని నిరాటంకంగా అమలు చేశారని కొనియాడారు. మండల టిడిపి పార్టీ ఆవరణలో ఏర్పాటు చేసిన మెగా లు రక్తదానం తొలిత టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు గెద్ద అన్నవరం సర్పంచ్ తాడ్డి తిరుపతి శరకాన రామునాయుడు గెద్ద కాశి రెడ్డి సత్యనారాయణ మండలంలో పలు గ్రామాలు నాయకులు రక్తదానం చేశారు. అనంతరం ఎన్వియన్ బ్లడ్ బ్యాంక్ సంస్థ తరపున వచ్చిన ప్రతినిధులను సాలువతో సత్కరించి అభినందన పత్రాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, కొరిపిల్లి చిన్ననాయుడు రాయిపల్లి గౌరీ గొర్లె ముసలి నాయుడు యం.పి.టి.సి రెడ్డి ఎర్రి నాయుడు యాసరపు రామానాయుడు పల్లె సింహాద్రి కొరిపిల్లి అప్పలరాజు పడాల గంగులు హరి ఈశ్వారావు మాతృభూమి సేవా సంస్థ కార్యదర్శి గోపాల్ రావు ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ త్రిసానిక దినేష్ మాళవిక భాస్కర్ రావు టిడిపి కార్యకర్తలు అభిమానులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సర్పంచ్ సాయిరాం ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు నివాళులు

విశాలాంధ్ర–తెర్లాం : మండలంలో అరసభలగ గ్రామ సర్పంచ్ కోరగంజి సాయిరాం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగు ప్రజలకి ఎన్నో సేవలు అందించి చేసిన మహా వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోయినా ఆయన స్థాపించిన పార్టీ తెచ్చుకొని ఎన్నో మంచి పనులు చేసిన వ్యక్తి మహనీయులు వర్ధంతి వేడుకలు జరుపుకోవాలని మా వంతు బాధ్యతగా మా గ్రామంలో మాకు ఎంతో సంతోషంగా ఉందని సాయిరాం విలేకరులతో మాట్లాడుతూ శనివారం తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు తెలుగుదేశం నాయకులు వేడుకల్లో పాల్గొన్నారు.

గజపతినగరంలో ఎన్టీఆర్‌కు టిడిపి శ్రేణుల నివాళులు

విశాలాంధ్ర–గజపతినగరం: టిడిపి వ్యవస్థా పకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం గజపతి నగరంలో ఎన్టీఆర్ విగ్రహానికి సీనియర్ టిడిపి నాయకులు కొండపల్లి కొండలరావు, పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజకీయ అవకాశం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మక్కువ శ్రీధర్ గంట్యాడ శ్రీదేవి లంక బంగారు నాయుడు పొట్నూరు అప్పలరామ్, జి గోవిందరావు మీసాల జానకి రాపాక అచ్చం నాయుడు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ..

పశువులకు ఆరోగ్య శిబిరాలు డాక్టర్ గాయత్రి

విశాలాంధ్ర–లక్కవరపుకోట: పశువులకు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు లక్కవరపుకోట పశువైద్యాధికారి కోరాడ గాయత్రి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 31 వరకు 12 రోజులు పాటు గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించబడతాయని తెలిపారు. బసవైద్యులచే పరీక్షించి ఉచితంగా వైద్యం అందించబడును, తేలికపాటి శస్త్ర చికిత్సలు నిర్వహించి, ఎదకురాని, చూ లు కట్టని, ఇతర గర్భకోస వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించబడునని అన్నారు. ఎదలో ఉన్న పశువులను గుర్తించి కృత్రిమ గర్భాధారణ చేయబడును అన్నారు. ఛూ డి పరీక్షలు నిర్వహించి శాస్త్రీయ సూచనలు ఇవ్వబడును అన్నారు. పశువులకు, దూ డ లకు, సన్న జీవాలకు నట్టల మందు ఉచితముగా త్రాగించి బడునని తెలిపారు. క్రమము తప్పకుండా నట్టల నివారణ మందు జీవాలు దూడలు తాపించడం వలన బరువు పెరిగి ఆరోగ్యంగా ఉంటాయని వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుందని పాడి పశువులకు నట్టల నివారణ మందు త్రాపించడం వలన పునరుత్పత్తి పెరుగుతుందన్నారు. బస్సు ఆరోగ్య సంరక్షణలో భాగంగా అన్ని గ్రామాలలో సామూహికంగా పశువులకు వ్యాధి నిరోధక పేకాలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. గొర్రెలు, మేకలు కు ఉచితంగా బొబ్బ వ్యాధి నివారణ టీకాలు అందించడం వలన సన్న జీవాలలో వ్యాధి నిరోధక శక్తితో పాటు పెరుగుదల పునరుత్పత్తి సామర్థ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ శిబిరాలలో పశుపోషకులకు శాస్త్రీయ పశు యాజమాన్య పద్ధతులు పై పశు విజ్ఞానంపై అవగాహన సదస్సులు నిష్ణాతులైన పశు వైద్యులచే నిర్వహించబడుతుంది అన్నారు. పశుపషకులకు ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు ను అందించడంతోపాటు పశుసంవర్ధన రంగాన్ని మరింత మెరుగుపరిచే క్రమంలో వివిధ నూతన పథకాలను ప్రవేశపెట్టి తోడ్పాటును అందించడానికి గోకులం బహు వార్షిక పశుగ్రాస క్షేత్రాలు పశు భీమా రాయితీపై ఇన్పుట్ సరఫరా కిషన్ క్రెడిట్ కార్డులు పశుస పశు ఆరోగ్య సేవలు వాహనాలు లింగ నిర్ధారణ వీర్యం, పిండ మార్పిడి పరిజ్ఞానం వంటి పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ రకమైన సూచనలు పాటించడం వలన పశువులు ఆరోగ్యానికి, ఉత్పాదకడానికి, వ్యాధులను నియంత్రించడానికి పశుపోషణ ఖర్చులు తగ్గించడానికి సేవలను పశుభాషకులకు మరింత చేరువ చేయడానికి తెలిపారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర–రాజాం: టీడీపీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్య మంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు శనివారం రాజాం టీడీపీ కార్యాలయంలో జరిగాయి. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు కోండ్రు జగదీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు గురవాన నారాయణరావు, నంది సూర్యప్రకాశరావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, లచ్చుబుత్తుల కృష్ణమూర్తి, టంకాల కన్నంనాయుడు, త్రినాధ, పెంకి గౌరీశ్వరరావు, శాసపు రమేష్ కుమార్, జిటి నాయుడు, కాటం శ్రీనివాసరావు, నాగార్జున, అంపోలు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సామాజిక ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, రొట్టె పంపిణీ చేసారు.

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె ఏ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణుల నివాళులు

విశాలాంధ్ర–గజపతినగరం: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు తెలుగు ప్రజల ఆరోగ్య దైవం అన్న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గజపతినగరంలో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె ఏ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల అరాచక పాలనలో టిడిపి కార్యకర్తల కృషి మూలంగా అంతమయిందని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మంచి రోజులు వచ్చాయి అన్నారు రాష్ట్రంలో అభివృద్ధి మరల జరుగుతుందని పోలవరం నిర్మాణం వేగవంతం అయిందని పోలవరం పూర్తయితే నియోజకవర్గం లో 60 వేల ఎకరాలకు నీరు అంది మంచి జరుగుతుందన్నారు ఎన్టీఆర్ చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి కారణమని నేడు వారి వారసత్వం అందిపుచ్చు కొన్నారని అన్నారు నారా లోకేష్ తీసుకున్న విధానాల కారణంగానే కోటికి పైగా సభ్యత్వాలు నమోదు గత ఐదేళ్లు పనిచేసిన ప్రతీ కార్యకర్తకు మంచి జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మీనాయుడు మాజీ ఏఎంసి చైర్మన్ బుద్ధరాజు నరసింహ వర్మ బొండపల్లి మాజీ జెడ్పీటిసి బండారు బాలాజీ తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు చైతన్య బాబు మాజీ సిహెచ్ చైర్మన్ మిత్తిరెడ్డి వెంకటరమణ కొండబాబు రాజు ఎల్లాపు కృష్ణ గజపతినగరం టిడిపి నాయకులు ఎడ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ

విశాలాంధ్ర – బొబ్బిలి : భారత సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వివిధ కేసుల్లో బెయిల్ లేకుండా జైల్లో ఉన్న ఖైదీలు ఉచిత న్యాయం కోసం మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ సంప్రదించి దరఖాస్తు చేస్తే మండల న్యాయ సేవా సంస్థ ప్యానల్ న్యాయవాదులు ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎం అరుణశ్రీ పిలుపునిచ్చారు. శనివారం మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ స్థానిక సబ్ జైలును సందర్శించారు. సబ్ జైల్లో ఉన్న ఖైదీలకు పొందుతున్న మౌలిక వసతులు ను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు మెనూ సక్రంగా అందించాలని జైలు సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మండల న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు పై అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సేవలను అవసరమైన ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలు నాయి చట్టాల పైన అవగాహన కల్పించారు. సబ్ జైలుకు వచ్చిన ఖైదీలు సత్ప్రవర్తనతో నేర ప్రవృత్తిని విడనాడాలని మంచి పౌరులుగా తయారై శిక్ష అనంతరం సమాజంలో మంచి పౌరులుగా జీవనం సాగించాలని కోరారు.

సంక్షేమ వెలుగులు నింపిన యుగ పురుషుడు ఎన్టీఆర్ : కర్రోతు

విశాలాంధ్ర–భోగాపురం. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన యుగ పురుషుడు ఎన్టీఆర్ అని మండల టిడిపి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పోలిపల్లి గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అధికారం అంటే 'పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మానసీయులు ఎన్టీఆర్ అని కొనియాడారు. అలాగే రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను ఒకసారి జప్తికి తెచ్చుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి దాసరి అప్పలస్వామి,పార్లమెంటు తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కర్రోతురాజు, కవులవాడ ఎంపిటిసి ప్రతినిధి కోరాడరాము, ముంజేరు ఎంపీటీసీ పిడుగు వెంకట సత్యం,మండల పార్టీ ఉపాధ్యక్షులు కోలా రామసూరి,రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ నీలాపుఅప్పల రెడ్డి ,లింగాలవలస సర్పంచ్ ప్రతినిధి బుగత రామ్మోహన్, తెలుగు యువత అధ్యక్షులు తోగులు రెడ్డి, పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి అరజల్ల ఎర్రోడు తాత,రావాడ యూనిట్ ఇన్చార్జి అవునాపు శ్రీను భోగాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు బొద్ద హరిబాబు,మండల కార్యదర్శి బైరెడ్డి రామకృష్ణారెడ్డి, లీగల అధ్యక్షులు గరికిన చిన్న రాములు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు

పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలి

నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర–విజయనగరం అర్బన్ : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా ప్రతి ఒక్కరూ పాటించాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ చేపట్టారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను కూడా చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ప్రతినెల మూడవ శనివారం నాడు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. నెలకొక అంశంపై కార్యక్రమాలు రూపొందించినట్లు వెల్లడించారు. ఇంటింటి చెత్త సేకరణ శతశాతం జరగాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, ఘన వ్యర్ధాలను శతశాతం శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం, తిరిగి వినియోగించ గల వ్యర్ధాలను రీసైకిలింగ్ చేయడం,చెత్తకుప్పలు లేని సమాజ నిర్మాణం, 100% వాడుక నీటి నిర్వహణ, ఓడిఎఫ్ ప్లస్ ఆదర్శ వార్డులు గా తీర్చిదిద్దడం, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలని ఆయన తెలిపారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం స్వచ్ఛమైన వాతావరణం ఇంటిదగ్గర పనిచేసే చోట శుభ్రతతో మన నగరాన్ని మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో యం.ఈ.టి రాయల్ బాబు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ లో అందరూ భాగస్వాములవ్వాలి

విశాలాంధ్ర–రాజాం : రాజాం మండల పరిషత్, మున్సిపాలిటీ ల సంయుక్త ఆధ్వర్యంలో రాజాంలో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమం జరిగింది. టీడీపీ నాయకులు కోండ్రు జగదీష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ముందుగా అందరూ ప్రతిజ్ఞ చేసారు. అనంతరం మొక్కలు నాటి, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జగదీష్ మాట్లాడుతూ, ప్రతీ ఇల్లు, ప్రతీ వాడ, ప్రతీ గ్రామం పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఇదే అందరి లక్ష్యం కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వావిలపల్లి. శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ జె. రామప్పలనాయుడు, ఎంఇఓ దుర్గారావు, ఆరడబ్ల్యుఎస్ ఏఈ జగన్, పలువురు అధికారులు, సచివాలయాల సిబ్బంది, తూర్పుకాపు సంక్షేమ సంస్థ డైరెక్టర్ గురవాన నారాయణరావు, టీడీపీ టౌన్ అధ్యక్షులు నంది సూర్యప్రకాశరావు, టీడీపీ నాయకులు దుప్పలపూడి శ్రీనివాసరావు, కాటం శ్రీనివాసరావు, పెంకి గౌరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పన్నులను చెల్లించాలి

నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర–విజయనగరం అర్బన్ : విజయనగరం నగరపాలక సంస్థనకు ఆస్తి పన్నులు, ఖాళీ స్థలముల పన్నులు, నీటి చార్జీలను తేదీ 31.3.2025 వరకు బకాయిపడిన మొత్తంను నగరపాలక సంస్థ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కౌంటర్ నందు వెంటనే చెల్లించవలసిందిగా విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఓ ప్రకటన ద్వారా తెలిపారు. లేనియెడల ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థ చట్టం 1955 ప్రకారం చర్యలు తీసుకొనబడునని మరియు సదరు ఆస్తిపన్ను బకాయిదారుల ఎలక్ట్రిసిటీ కనెక్షన్ డిస్ కనెక్ట్ చేయవలసినదిగా సూపరిండెంట్ ఇంజనీర్ ఏపీ ఈపీడీసీఎల్ వారికి సిఫార్సు చేయబడునని తెలియజేయడమైనది. కావున నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్నులు, ఖాళీ స్థలముల పన్నులు, నీటి చార్జీలు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, అడ్వర్టైజ్మెంట్ చార్జీలు, తాత్కాలిక ఆక్రమణ పన్నులు మొదలగునవి సకాలంలో చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా ప్రకటన ద్వారా కోరారు.

వైభవంగా ముత్యాలమ్మ తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర–వేపాడ : మండలంలోని దబ్బిరాజు పేట గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తీర్థం మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది.ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అమ్మవారికి ధూప దీపం నైవేద్యాలుతో పాటు డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి భక్తురాలతో ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని మొక్కలు చెల్లించుకున్నారు.అలాగే రాత్రి 9 గంటల నుండి విశాఖ నాయుడు థ్రిల్లర్స్ వారిచే ఏర్పాటుచేసిన డ్యాన్స్ బేబీ, డ్యాన్స్ బేబీ,కార్యక్రమంను బంధువులతో కలిపి గ్రామస్థులు చూసి ఆనందించారు. కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కోన వెంకటేష్, జొన్నపల్లి శ్రీను,గ్రామ పెద్దలు కోన సత్యరావు,చామంతులు గంగాధర్, ఏడువాక దేముడు, ఏడువాక కృష్ణ స్వామినాయుడు, జొన్నపల్లి రమణ పాల్గొని నిర్వహించారు.

రీ సర్వే ప్రక్రియపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర–తెర్లాం: శనివారం ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు లో భాగంగా తెర్లాం మండలంలో పనుకువలస గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసి తదుపరి జరుగు రీ సర్వే ప్రక్రియ మీద రైతులందరికీ అవగాహన కల్పించుట కొరకు జేవిఎస్ఎస్ రామమోహ నరావు, ఆర్ డి ఓ , బొబ్బిలి వారి ఆధ్వర్యంలో గ్రామ సభ మరియు ర్యాలీ నిర్వహించడమైనది , ఈ కార్యక్రమం లో తెర్లాం తహసీల్దార్ హేమంత్ కుమార్ వారితో పాటు మండల సర్వేయర్ , రిసర్వే డిప్యూటీ తహసీల్దార్ , మండల రెవెన్యూ పరిశీలకులు మండల స్థాయి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం- ఆరోగ్యంగా ఉందాం

మండల పార్టీ అధ్యక్షుడు జగ్గుబాబు

విశాలాంధ్ర–వేపాడ: గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం ఆరోగ్యంగా ఉందాం అని మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గిబాబు అన్నారు. మండలం పెదకృష్ణరాజపురం గ్రామంలో గ్రామ సర్పంచ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముమ్ములూరి జగన్నాథం (జగ్గ బాబు) ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛదివస్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామ పరిసరా పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని అలాగే చెత్త చెదారులను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని సూచించారు. ముందుగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి. అప్పలనాయుడు వార్డమెంబర్లు వాసు, మురళి సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొని, ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

జిల్లా సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర–విజయనగరం ఫోర్ట్ : జిల్లా సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ సంఘం నూతన జిల్లా కార్యవర్గం ఏర్పాటైనట్టు ఆ సంఘం అధ్యక్షుడు ఆర్.ఎస్.కుప్పురావు ఒక ప్రకటనలో తెలిపారు. తాను అధ్యక్షునిగా, బి.జగన్నాధరావు ఉపాధ్యక్షునిగా, టి.సత్యమూర్తి ప్రధాన కార్యదర్శిగా, టి.వి.సత్యనారాయణ కోశాధికారిగా కొత్త కార్యవర్గం ఏర్పాటైనట్టు పేర్కొన్నారు. ఈ ఏదాది జనవరి నుంచి మూడేళ్ల పాటు యీ కార్యవర్గం వుంటుందన్నారు.

స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌లో ప్రజలను భాగస్వామ్యం చేయండి

బుడా చైర్మన్ తెంటు

విశాలాంధ్ర–బొబ్బిలి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రత పాటించాలని కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేయాలని అందుకు అవగాహన చేయాలని మాజీ ఎమ్మెల్యే బుడా చైర్మన్ తెంటు లక్షుంనాయుడు పిలుపునిచ్చారు. శనివారం పట్టణం చీపురుపల్లి వీధిలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుడా చైర్మన్ తెంటు లక్షుంనాయుడు పాల్గొని ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత పాటించాలని అందుకు సంబంధిత సిబ్బంది ప్రజల అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం మండల ప్రజా పరిషత్ అధికారి రవికుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి జాగానా విజయలక్ష్మి లు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కోసం మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ ఐ సురేష్, నాగరాజు, మున్సిపల్ సహా ఇంజనీర్ ఈశ్వర గుప్త, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ కు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించిన కేంద్ర ఎంపీ శ్రీభరత్ కృషి ఫలితంగా ఫలించిన ప్యాకేజీ

ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే కోళ్ళ



విశాలాంధ్ర – వేపాడ: విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ కృషి ఫలితంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించడం జరిగిందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి తెలిపారు. శనివారం విశాఖపట్నంలో గల తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీ శ్రీ భరత్ నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. గత ఎన్నికల మానిఫెస్టోలో భాగంగా ఇచ్చిన 7 హామీలలో ఒకటి – విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయకుండా ఆపుతామని చెప్పడం జరిగిందని అందుకు అనుగుణంగా విశాఖ ఎంపీ శ్రీ భరత్ కేంద్ర మంత్రి కుమార స్వామి. అనేక సందర్భంలో కేంద్ర మంత్రులను కలిసి ఇక్కడ పరిస్థితి వివరించి ఎప్పటి కప్పుడు కార్మికులకు భరోసా కల్పించారని తెలిపారు.అలాగే విశాఖ ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం ఎంతో హర్షణీయమని ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు లాలం అర్జునరావు, కరెడ్ల ఈశ్వర రావు,కొట్యాడ రమణమూర్తి, మాకేన నవీన్ పాత్రుడు, గోగాడ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

సెంటినరీ కెనెడియన్ బాప్టిస్ట్ చర్చ్ కార్యవర్గం

విశాలాంధ్ర-రాజాం: రాజాం సెంటినరీ కెనెడియన్ బాప్టిస్టు చర్చ్ లో 70 వ మహాసభలు మనంగా జరిగాయి. సుమారు 200 మంది రాయబారులు వివిధ బాప్టిస్టు సంఘాల నుంచి హాజరయ్యారు. బిషప్ డిఎస్ వివిన్ కుమార్ ప్రారంభోపన్యాసం చేసారు. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షునిగా పి. జార్జ్ ఎబినేజర్, కార్యదర్శిగా కె. కృపారావు, ట్రస్ట్ చైర్మన్ గా హెచ్ఎస్ఎస్ పాల్, రికార్డింగ్ సెక్రటరీగా సిహెచ్ జె ప్రవీణ్, క్రిస్టియన్ ట్రైనింగ్ చైర్మన్ గా కె. రామారావు, ట్రజరర్ గా కెజెఎస్ ప్రేమకుమార్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో చిట్టిబాబు, కె, దేవదత్తం, ఎల్. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య ఆరోగ్య శిబిరాలు

విశాలాంధ్ర-గంట్యాడ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మండలంలో ఆరోగ్య శిబిరాలు రోజుకి మండలంలో రెండు గ్రామాలు చెప్పను మొత్తం 24 శిబిరాలు ఏర్పాటు చేయబడుచున్నవి ఈ శిబిరాలలో గొర్రెలకు, లేక దూడలకు, ఆవులు, గేదెలకు నట్టల నివారణ మందులు సరఫరా చేసి పట్టడం జరుగుతుంది మరియు గొర్రెలకు మరియు మేకలకు మసూచి టీకాలు కూడా వెయ్యబడును వాళ్లకు సంబంధించి కొక్కెర తెగులకు, మసూచిటీకాలు వేయబడును. ఆవులు, గేదెలకు చూడు తనిఖీలు, గర్భకోసావ్యాధులకు చికిత్స, లు, చేయబడును. ఏర్పరిచిన సదరు శిబిరాలకు వసు వైద్య బృందం రెండు బృందములుగా ఏర్పడి పశు వైద్యుల పర్యవేక్షణలో కార్యక్రమము నిర్వహించబడును అని తెలిపారు. కావున మండల పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని జిల్లా పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రెడ్డి కృష్ణ మరియు ప్రాంతీయ పశు వైద్యశాల బాధ్యులు సూచించారు.

రాజాం చెందిన వావిలపల్లి భార్గవ అసిస్టెంట్ కమిషనర్ గా (స్టేట్ టాక్స్) బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-రాజాం/పిడుగురాళ్ల. వాణిజ్య పన్నుల శాఖ పిడుగురాళ్ల సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ (స్టేట్ ట్యాక్స్)గా శనివారం వావిలపల్లి భార్గవ బాధ్యతలు స్వీకరించారు. 2022 బ్యాచ్ గ్రూప్ 1 అధికారి అయిన భార్గవ శిక్షణ పూర్తి చేసుకున్న తరువాత మొదటి పోస్టింగ్ ఇదే. విజయనగరం జిల్లా రాజాంకి చెందిన భార్గవ జీఎమ్మార్ ఐటీలో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసోసియేట్‌గా పనిచేశారు. గ్రూప్-1 ఇంటర్వ్యూకి 2018, 2022లో హాజరయ్యారు. ఇప్పటివరకు పిడుగురాళ్ల సర్కిల్ ఇన్చార్జిగా వ్యవహరించిన సత్తెనపల్లి సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున రావు సిబ్బందికి నూతన అసిస్టెంట్ కమిషనర్‌ను పరిచయం చేశారు. ఈ సందర్భంగా వావిలపల్లి భార్గవ మాట్లాడుతూ “అంతా కలిసి పనిచేసి లక్ష్యసాధనలో సర్కిల్ ని ముందుకు తీసుకెళదాం” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-రామభద్రపురం : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదల పిన్నిదని తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. శనివారము ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఆనాడు 2 రూపాయి బియ్యం, పింఛన్లు, పేదలకు ఇల్లు నిర్మాణం వంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఈరోజు ఈ స్థాయిలో ఉండడానికి కారణం ఆయన చేసిన సేవలేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పశు వైద్యాధికారులు దినేష్, అవినాష్

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండలంలో గల రైతులందరూ పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారులు దినేష్, అవినాష్ శనివారం ఒక ప్రకటన లో తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని .మొదటి రోజు చుక్కపేట, పెదకాద గ్రామాల్లో ప్రాబరంభించడం జరుగుతుందని.అందులో భాగంగా పశువులుకు నట్టల నివారణ మందులు, టీకాలు వేయటం, గర్భాశయ వ్యాధులకు, సాధారణ వ్యాధులకు చికిత్స చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొనాలని కోరారు.

స్వచ్ఛతతోనే ఆరోగ్యం, ఆనందం

ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్రగీశృంగవరపుకోట: స్వచ్ఛతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే తొలిస్థానంలో నిలిపేలా స్వచ్ఛాంధ్ర స్థాపనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా శనివారం ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఎస్.కోట పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చారని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనిచ్చి పరిశుభ్రతను పాటించాలన్నారు. మన ఇంటి నుండి పరిశుభ్రతను ప్రారంభిస్తే, దానిని మన పిల్లలే ముందుకు తీసుకెళ్తారన్నారు. వచ్చే మార్చి 31 నాటికి జిల్లాలో ఏ ఒక్క మారుమూల గ్రామంలో కూడా బహిరంగ బహిర్భూమి లేకుండా చూడాలని, ఇది అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. పరిశుభ్రత ఎక్కడ ఉంటే ఆరోగ్యం అక్కడ ఉంటుంది. ఆరోగ్యం ఉన్న చోట సంతోషం, సంపద రెండూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సతీష్ ,ఇఓపిఆర్ఓ శ్రీ లక్ష్మి కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్-స్వచ్ఛ దివాస్ ను ప్రారంభించిన జనసేన మండల అధ్యక్షుడు జలపారి అప్పాడు దొర

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలం కనిమెట్ట గ్రామ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ,స్వచ్ఛ దివాస్.కార్యక్రమం శనివారం జరిగింది ఇందులో జినసేనా మండల అధ్యక్షుడు జలపర అప్పడిదొర పాల్గొని నాయకుల కల సాకారం అయ్యేలా అధికారులు ప్రజాప్రతినిధులు అంతా కలిసి ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్లు, పరిసరాలను శుభ్రం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా

చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజారోగ్యమే ప్రధాన ఎజెండా అని,పరిశుభ్రత అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజలందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమం ప్రతీనెలలో మూడో శనివారం చేయాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉన్నాయని ప్రతి నెలకొకసారి మనందరం కలిసి ఇదే స్ఫూర్తితో పనిచేసి “స్వచ్ఛ కనిమెట్ట” సాధించుకుందామని గ్రామస్థులకు పిలుపునిచ్చారు. పలు ప్రదేశాలను శుభ్రం చేసిన అనంతరం అందరూ కలిసి “స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ” చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు జలపారి అప్పడుదొర(శివ), స్థానిక పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కూనిశెట్టి గోవిందరావు కూటమి నాయకులు జలపారి శ్రీనివాసరావు, డొప్ప జోగులు, ఉక్కుడు తవుడు, గడిదీసి అప్పలరాజు పంచాయతీ కార్యదర్శి గండమాని అసిరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కార్తీక గురుమూర్తి, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

స్వచ్ఛ్ ఆంధ్ర సాధనకు అందరూ కృషి చేయాలి

ఎంపీడీవో నీలం అప్పలనాయుడు

విశాలాంధ్ర-జామి: రాష్ట్రాన్ని స్వచ్ఛ్ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు అన్ని వర్గాల ప్రజలు, అధికారులు, సిబ్బంది అందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని ఎంపీడీవో నీలం అప్పలనాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనతో శనివారం మండలం లోని అన్ని గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో ఈ కార్యక్రమానికి

ప్రారంభం చేసి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రామయ్య పాలెం లో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ సచివాలయ ఉద్యోగులతో పాటు ఇతర శాఖల ఉద్యోగులు అందరూ కలిసి గ్రామంలో పరిసరాలను శుభ్రపరిచారు. అన్నమరాజుపేటలో పంచాయతీ కార్యదర్శి ఎం.జగదీష్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మండల పరిషత్ కార్యాలయంలో మానవహారం

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్-స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-పూసపాటిరేగ: మండలంలో శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్-స్వచ్ఛ దివాస్ కార్యక్రమ జరిగింది.కార్యాలయంలో పరిసరాల లో చెత్తను శుభ్రం చేశారు. అనంతరం మండల అధికారులు ప్రజలు ,నాయకులు అందరూ కలిసి మానవ హారం ఏర్పడ్డారు .అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం వల్ల పూర్తిగా పరిసర ప్రాంతాలలో పారిశుధ్యం పెరుగుతుందని.దీని పై ప్రజలందరి భాధ్యత ఉంటుందని తెలిపి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్య క్రమంలో మండల నాయకులు మండల అధికారులు ప్రజలు పాలోన్నారు. ..

వంగర లో ఘనంగా ఎన్ టీ ఆర్ 29 వ వర్ధంతి

విశాలాంధ్ర-వంగర: తెలుగుదేశం పార్టీవ్యవస్థాపక అధ్యక్షులు, నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతినిశని వారంనాడు ఘనంగా జరిపారు. ముందుగా ఎన్ టీ ఆర్ చిత్రపటానికి రాజాం నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మజ్జి గణపతి, వంగర గ్రామ టీడీపీ అధ్య క్షులు బెవర సాయి రాం లు పూలమాలలు మివేసి నివాళులర్పించారు.అనంతరం ఈ సందర్భంగా ఎన్టీఆర్ మహనీయుదని,ఆయన ఈ మీరాష్ట్ర ప్రజానీకానికి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గణపతి వివతించారు. రాష్ట్రం లో పేదప్రజానీకానికి కూదు, గుడ్డ గూడు తదితర పథకాలు పెట్టిన మహెూన్నత వ్యక్తి ని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతి మరియు వంగర గ్రామ తెలుగుదేశం పార్టీ పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రూ.25 వేలు విద్యార్థికి ఆర్థిక సహాయం : ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-వేపాడ : లక్కవరపుకోట గ్రామానికి చెందిన విద్యార్థి కన్నంరెడ్డి యశ్వంత్ కి విశాఖ ఎంపీ శ్రీ భరత్ చేతుల మీదుగా శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి ఏర్పాటు చేసిన తన సొంత నిధులు ఆర్థిక సహాయంగా రూ.25 వేలు శనివారం విశాఖలో ఎంపీ కార్యాలయంలో అందించారు. కన్నంరెడ్డి యశ్వంత్ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ చదువుతున్నందున కుటుంబ ఆర్థిక స్తోమతతో ఇబ్బంది పడుతున్న కారణంగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆర్థిక సహాయం అందించారు. అలాగే విశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ వేద విద్యార్థుల విద్య కోసం ఆర్థిక సహాయం చేయడం అభినందియమన్నారు.మేరకు విద్యార్థి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాంప్రసాద్, ఎల్.కోట మాజీ జెడ్పీటీసీ కరెడ్ల ఈశ్వర రావు, మాకెన నవీన్ పాత్రుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.